చిన్నారిలోకం

బంగారపు సంచి

అమరసుందర్

పూర్వం ఓ అరబ్బీ బాలుడుండేవాడు. అతనిపేరు అహమ్మద్. అతని తండ్రికి ఓ ఒంటె ఉండేది. అతడు దానిమీద షికారి చేస్తుండేవాడు. కాని కొంత కాలానికి అతని తండ్రి మరణించాడు. తండ్రితోపాటే ఆ ఒంటె కూడా మరణించింది.

ఓ రోజున ఆ ఊళ్ళోనుంచి కొన్ని బండెలు పోతున్నాయి వాటినిచూసి అహమ్మద్ అనుకొన్నాడు మనసులో "ఊళ్ళో గనక ఒంటె ఉంటేనా? ఎంచక్కా కేళాలన్నీ తిరిగి వొద్దును. ఎప్పటికైనా డబ్బు కూడబెట్టి, ఓ ఒంటెనికొని తీరాలి!"

ఆ సంగతులు ఆ ఊరు దాటి వెళ్లాక, అహమ్మద్ అనివెళ్లిన వైపే చూస్తూ అలాగేనుండుకు నడిచాడు. కొండమీద గుణ ముందుకు వేశాడో లేదో అతని కాలికి ఏదో గట్టిగా తగిలింది. కిందికి చూశాడు. నేలమీద ఓ సంచి పడి ఉంది. దానిని పైకి తీసిచూశాడు. దాన్నిండా బంగారం ఉంది.

అహమ్మద్‌కు ఆశ్చర్యంవేసింది. తొలిసారి! ఇదంతా బంగారమేనా? ఇది ఎవరు దొరికింది కాబట్టి ఈ సంచి నాదే!" అనుకున్నాడు. మళ్లీ కాసేపాలోచించి "ఈ బంగారం నాది అయితే. నేను ముట్టకూడదు. ఇది పరుల సొమ్ము. ఇదెవరు పోగొట్టుకున్నారో తెలుసుకొని వారికిచ్చేస్తాను" అని అనుకున్నాడు.

అలా అనుకుంటూ బజారులోకి వచ్చాడు. బజారులో ఓ ముసలి షాపింపు వేస్తున్నాడు "లోకేశ్వరుడైన అసఫ్ బంగారపు సంచి పోయింది. అది తీసుకొచ్చిన వారికి అందులో సగం బంగారం బహుమతిగా ఇస్తాం!"

"ఇదుగో నేను తీసుకొచ్చాను" అన్నాడు అహమ్మద్.

"మరి నన్ను అసఫ్‌దగ్గరకు తీసుకెళతావా?" అని అడిగాడు.

"నాతోరా!" అని అహమ్మద్‌ను అసఫ్ దగ్గరకు తీసుకువెళ్ళాడు ఆ ముసలి.

తన బంగారపు సంచి దొరికినందుకు ఎంతో సంతోషించాడు అసఫ్. కాని అహమ్మదుకు అందులో సగం బంగారం ఇవ్వటానికి అతని మనస్సు ఒప్పలేదు. అంచేత ఓ పన్నాగం పన్నాడు. సంచి తెరిచి చూసి "ఇందులో నా పెద్దవజ్రం ఏది? కనిపించదే? నువ్వు తీశావా"? అని అహమ్మద్‌ను రెట్టించాడు.

"సంచీలో ఏముందో చూద్దామని సంచి తెరచాను. అందులో బంగారమే కనిపించింది. కాని వజ్రం కనపళ్ళేదండీ!" అన్నాడు అహమ్మద్ వినయంగా వొంగి

"నువ్వు చూళ్లేదూ?" అని కోపంగా అడిగాడు అసఫ్. "నేనే స్వయంగా ఆ సంచిలో పెట్టాను. నాకే నువ్వు మతిపోయిందనుకున్నావా? ఫో! ఫో! వెళ్ళి ఆ వజ్రం తీసుకురా! లేకపోతే నీకు సగం బంగారం ఇచ్చేదిలేదు" అని ఖండితంగా చెప్పాడు.

అహమ్మద్ ఏమీ మాట్లాడ్డేదు. సరాఫరి రాజాధర్నగర కెళ్ళాడు. జరిగిందంతా విన్నవించాడు. రాజు సావధానంగా విని అసఫ్‌ను పిలిపించాడు.

"నీ సంచిలో వజ్రంకూడా ఉందని మొదట్లో ఎందుకు చెప్పలేదు?" అడిగాడు రాజు.

"అయ్యా! అలా చెప్పడం అంతకుంచిది కాదనుకున్నాను. ఆ సంచిలో వజ్రం కూడా ఉందని తెలిస్తే దాన్ని తిరిగి మళ్ళీ నాకెవరూ కప్పజెప్పరని అనుకొని అట్లా చేశాను" అన్నాడు అసఫ్.

"అంచేత అహమ్మద్ నీకు సంచిని తీసుకొచ్చి ఇచ్చాడు. దానర్థం ఏమంటే ఆ సంచిలో వజ్రం లేదన్న మాట కాబట్టి ఇది నీ సంచికాదు ఎవరిదో సంచి ఐ ఉంటుంది. ఎంచేతంటే నీ సంచి అయితే అందులో వజ్రం ఉండాలి గదా మరి! అహమ్మద్‌కు నీ సంచి దొరకలేదు. ఎవరిదో సంచి దొరికింది. అంచేత ఆ సంచి ఆతనికే ఇస్తున్నాను" అన్నాడు రాజు.

అసఫ్ దగ్గర సంచి తీసుకుని అహమ్మద్‌కు ఇచ్చాడు రాజు. అసఫ్ తెల్లమొహం వేశాడు.

అహమ్మద్ ఇప్పుడు ధనవంతుడయ్యాడు. ఓ చక్కటి ఒంటెను కొనుక్కున్నాడు. దేశాలన్నీ తిరిగి చూశాడు. దురాశకు పోయిన అసఫ్‌కు చివరకు దుఃఖమే మిగిలింది

[పిల్లల అరేబియన్ కథ]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి

నూరేళ్ల కీర్తనం

1857 స్వాతంత్ర్య పోరాట చరిత్ర పోస్టేజీలో రు 1-50 లు, వి. పి. లేదు అనంతి ప్రచురణలు. విజయవాడ-2

చదవండి:

		పేజీలు	వెల
ప్రాచీన కావ్యమంజరి	జి. వి. సోమయాజులు		1.50
మునిగోరింట (కథలు)	మల్లాది కృష్ణశాస్త్రి	142	1.25
లంగవల్లి (కథలు)	,,	190	1.25
యెడారిపాటలు	కందూరి సుబ్బారావు	115	3.00
మహాప్రస్థానం	శ్రీ శ్రీ	100	1.00
ప్రజా వాఙ్మయం	చింతా దీక్షితులు	108	1.50
శాస్త్ర పరిశోధనలు	కొడవటిగంటి	70	0.62
ప్రాణులు - ప్రపంచం	,,	112	1.00
ఉభయకిరణాలు(నవల)	పోతుకూచి సాంబశివరావు	280	3.00
రామాయణవిశేషములు	పురభరం ప్రతాపరెడ్డి	350	3.00
నాగార్జునసాగరం	సి. నారాయణరెడ్డి	116	1.50
సూత పురాణం (1. 2, 3, 4 భా)	త్రిపుర్నేని రామస్వామి చౌదరి		6.50
ముగ్గులు	గొల్లపల్లి వెంకటేశ్వరరావు	60	2.00
వ్యాస చంద్రిక	గురజాడ అప్పారావు	172	1.50
మహాకవి డైరీలు	,,	304	2.50
ముత్యాలసరాలు	,,	56	0.62
ఆణిముత్యాలు	,,		1.00
కన్యాశుల్కం	,,	198	2.00

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 2

పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాద్

చిన్నకథ

దొంగలున్నారు జాగ్రత!

"శోభశ్రీ"

అని కేసంగి శెలవలు. నాకుప్రతి సంవత్సరం సెలవల్లో ఏదోఒక ఊరు వెళ్ళే అలవాటు. ఈ సారి నాకు మన్నయ్యగారి ఊరెమీద మోజు పడింది. అది చాలా దూరంలేండి. మూడు రోజుల ముప్పాతికపూట గోలచేయగా నా కోరిక ఫలించింది. మనకెప్పుడు అలవాటేగా అనుకున్నాను. మర్చిపోయాను చెప్పటం నేను చదివేది ధర్మపురం! ఎట్లా గైతేనేం మా వాళ్ళని "ఊ" అని పించే టప్పటికి ఐదుపొన్లు తగ్గానంటే వమ్మండి. మా వాళ్ళు మంచిరోజు చూచి, ఎట్లా వెడతాడు అంతదూరం అని భయపడుతూ, జాగ్రత్తగాపోయి రారాబాబు అని పది రూపాయిలిచ్చి మా వాణ్ణి స్టేషన్ దాకాపంపి బండి ఎక్కించి రమ్మన్నారు.

మేము వెళ్ళాల్సిన బండి రాత్రి బండిలేండి! అక్కడనుంచి మనఫని చూసుకోండి, ఎట్లాగుందో నేనేచెప్పలేను! కనబడ్డవాడితోటల్లా నా ప్రయాణం గురించి ఏకధాటిగా కోసేయటం మొదలెట్టేశాను. ఇంతా నాకు ఘనంటేగా?

ప్రొద్దుకూకంగానే మావాణ్ణి తీసుకొనిబయల్దేరా, టిక్కెట్టుకొనుక్కొని, జేబురుమాల్లో పెట్టి, చుట్టి, కట్టి నాలుగు జేబుల్లో పెట్టుకొని, జేబురుమాలకు లాగు జేబుకు కలిపి ఒక పిన్నీసుపెట్టి, ఒకసారి మళ్ళీ విప్పదీసి (ఇంతకీ జేబురుమాల్లో టిక్కెట్టుందో లేదో అని) చూసి, ప్లాట్‌ఫారంమీద పెట్టెపెట్టి దానిమీద నేను మావాడు చతికిలపడ్డాం. నాకు మహాచెడ్డ అనుమానంలేండి! అందుకనే మళ్ళీ జేబురుమాల చూసుకొని కూర్చున్నా నేను. సామాన్యంగా నా అంత ధైర్యస్తుడు ముల్లోకాల్లో లేడనుకుంటుంటేవాడిని. అదేమి ఖర్మమోగాని ఇంటిద్దర అర్ధరాత్రప్పుడు మెసుకుళ పెట్టేవండి. ఇక మన పనిఉండేదే, అదంతా మీకెందుకు లేండి! కూర్చున్నాం కూర్చున్నాం ఎంతసేపు కూర్చున్నా బండివస్తేనా! ఇంతలోకే ఒక టి. సి. దగ్గున మిచ్చాడు.

"బండి ఎంతలేట"ని అడిగాం.

"మాడు గంటలు లేటు"న్నాడు.

"శుభం"అనిమళ్ళా తతికిలపడ్డాం. మా వాడు వెళ్ళి ఆ రోజే వచ్చిన పత్రికను కొనుక్కొచ్చాడు. దగ్గాగా సెకండ్‌క్లాస్ వెయిటింగు రూములో కెళ్ళి చదవటం మొదలెట్టాం.

మాయింట్లోనే సామాన్యంగా సినిమా కెళ్ళాలంటే ముప్పాతికగంట ముందు బయల్దేరేవా, అరగంట ఆలస్యంగా జేరేవాళ్ళం. అట్లాగా 8-30 కి రావాలిసినబండి చిన్నగా 11-30కొచ్చింది. మావాడు నన్ను నిద్రపోతుంటే లేపి బండెక్కించి చిన్నగావాడు కొంపకు జేరుకున్నాడు.

ఆపెట్టెలో మనకొక్కడు తెలిసినవాడులేడు. నా ఎదురుగ్గా అరవైయేండ్ల ముసలివాడు, ప్రక్కనే యిరవైయేండ్ల యువతి, ముగ్గురు పిల్లలు కూర్చున్నారు. ఆ అమ్మాయి ముసలాయన కూతురని చిన్నరకు తెలిసింది. చివరకు తెగించి "మీ రే వూరు వెళుతున్నారండి?" అని అడిగేశాను. నా ప్రశ్నకు ఆయన ఒక చిరునవ్వునవ్వి "నీవెక్కడికి వెళుతున్నావు?" అని తిరుగుప్రశ్న వేశాడు. సరేలే. ఏదో మాట్లాడాడు గదాయని, నేనొకాకుదుర్చు కుందామని మంచివాడులాగా యున్నాడనే ఉద్దేశ్యంతో, నే వెళ్ళాల్సినవూరు, మన్నయ్యపేరు, ఆయన ఉద్యోగం ఏకరువుపెట్టేశా.

"ఈ అబ్బాయిగూడ మన ఊరే వస్తున్నాడు, వీళ్ళన్నయ్య నాకు బాగా తెలుసు, మనయింటి దగ్గరేలు, పాపం! చాలా మంచివాడు. ఒకసారి నాకు ఉద్యోగంపోతే యిప్పించాడు గూడ" అని ఒక ఉపన్యాసం యిచ్చాడు, ఫుల్‌స్టాప్ లేకుండా నన్ను మన్నయ్యని కలిసి ఊరుతో.

"అయితే నన్ను మన్నయ్యగారింటికి తీసుకెళ్తావా?" అన్నా నేను అతి ఉత్సాహంతో.

"ఓ! దానికేం! దిగదుస్తాలే!" అన్నాడు.

మీరు నమ్మకారో నమ్మరో గాని ఒక్కసారి ఆ పెట్టెలో సంతోషం పట్టలేక ఎగిరి గంతేసానకోండి. ముసలాయనన్నాడు గదా, తను మన్నయ్యగారింటికివెళ్ళి నాబుగేళ్ళయిందని, ఇల్లుమర్చిపోయానని, బాగా జ్ఞాపకంలేదని, నాకేమన్నా గుర్తులు చెప్పాలేమోనని అడిగాడు.

నేను "ఆ ఊళ్లో పెద్ద గేటు, ఆ గేటు ప్రక్కన పెద్ద నీళ్లట్యాంకుట, దాని ప్రక్కనే మన్న పెద్ద మందుల పాపట, ఆ పాపు ప్రక్కనందులో కుడివేతివేపునుంచి నాల్గో యిల్లట" అని గడ గడ అప్పచెప్పేసా.

"అవున"ంటూ ఈ లూ పాడు. "ఇప్పుడు తెలిసిందిలే, మీ యింటి దగ్గర నిన్ను దిగదుస్తాలే" అన్నాడు. కాలక్షేపణ బటానీల్లాగా ఏదో వాగటం మొదలెట్టాడు. ఈ రూటులో దొంగల భయాల్లేవని కాని "గంగిరెద్దుపాలెం" జంక్షన్‌వద్ద మాత్రం దొంగలుంటారు జాగ్రత్తగా ఉండమని హితబోధ చేశాడు. నేను చిన్నపిల్లాణ్ణిగా "ఊ" కొట్టి ఊరుకున్నా. ఇంతలోకే "పత్రిక" చదవటం పూర్తయింది. పెట్టెలో తువ్వాల తీసుకొని, తలకు చుట్టుకొని నిద్రాదేవతకు దాసుణ్ణయాను. జేబురుమాల మాటగూడ మర్చిపోలా! ఒకసారి మళ్ళీ చూసా రైలు పడెన్ బ్రేకువల్ల మధ్యలో మెళుకువవచ్చింది. నా పెట్టె చూద్దునుగదా ముసలాయన తలక్రింద వుంది. పాపం! పోనీలే తలక్రింద ఏమీలేకపోతే నిద్రపట్టదు గామోనని మళ్ళా నా కలల ప్రపంచంలో ఊగిసలాడుతున్నాను. సామాన్యంగా పిల్లలది జాలిగుండెని తెలుపనుకుంటాను మీకు! ఇంతలోకే గంగిరెద్దుపాలెం స్టేషను వచ్చింది. ఆ ముసలాయన నిద్రలేచి నన్నులేపి "మా వాళ్లు మా అమ్మాయిని చూడటానికి వస్తారు. మరీ బలవంతం చేస్తే వాళ్ళయింటికి వెళ్ళాల్సివస్తుందేమో, లేకపోతే ఈ పెట్టెకే వస్తాలే జాగ్రత్త!" అని ఒక చిరునవ్వు నవ్వి వెళ్ళిపోయాడు.

నేను బిత్తరపోయాను.

ఇంతలోకే మళ్ళారచ్చి "హడావుడిలో మర్చిపోయాను. శోభయ్యని న్నడిగానని చెప్పకున్నారని మెన్నయ్యతో చెప్పు" అని వెళ్ళిపోయాడు.

నేను అయోమయంగా అలాగే చూస్తున్నాను.

మళ్ళీ ముసలాడురాలా. జవం ఎక్కువకమంది లేరుగదాయని, ఆ పెట్టె అక్కడేపెట్టి తెల్లవారిందిలే ఇంకేం నిద్రలే, అనుకొని, మెసుకువతో కూర్చున్నా, అంకుతో ఈ స్టేషన్‌లో దొంగలెక్కువన్నాడు ఆ ముసలాడు. ఎట్లా వస్తారో చూద్దామని, ధీమాగా, జాగ్రత్తగా కూర్చున్నా.

ఎవరో ఒకాయన నన్నుపిలిచి "వోటు చూస్తుండు ఇప్పుడే వస్తా" నన్నాడు. వస్తానన్నాడు గదా అని ఒకఅణా ఇచ్చి పళ్ళపొడి పొట్లం తెమ్మన్నా. తీసుకున్నాడు అంతే చెల్లు! బీడీలు కొనుక్కొని ఇంకొక పెట్టెలో ఎక్కిఉంటా డనుకున్నా.

మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంటికి జేరి, భోంచేసి పడుకున్నా. సాయంత్రం ఐదవరంగానే స్నానంచేసి, పికాసు వెళదామని బట్టలకోసం పెట్టె తెస్తే ఏముంది? ఏవో పాతగుడ్డల తుక్కుంది!!

మన్నయ్యను 'శోభయ్య అనే అతను నీకు తెలుసా' అంటేతెలియదన్నాడు. "అరి ముసలి పీనుగా!" అనుకున్నా.

వుయ్యాల

— శ్రీ కె. జి. ధర్

వ్యవసాయ కూలీ సంఘ నిధికి పెండ్లికానుక

కూనవరం, జూన్ 5

రాళ్లోలు తాలూకా కూనవరంలో మనుమ వరసింహమూర్తి - కాకర వెంకాయమ్మ గార్లు తమ వివాహ సందర్భంలో వ్యవసాయ కూలీ సంఘానికి రు. 10/-, కమ్యూనిస్టు పార్టీకి రు. 6/- లు విరాళంగా ఇచ్చారు.

"ఏరువాకపున్నమనాటి ప్రొద్దున"



చిత్రకారుడు :— శ్రీ వెల్లటూరి పూర్ణానంద శర్మ బోర్డు హైస్కూలు, వల్లభాపురం

పాపనగవు

నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో మేఘములు నాట్యమాడాలి
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో తారకలు తరలి రావాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో తొలకరులు చిలకరించాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో రతనాలు దొరిలిపోవాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో కుసుమములు వికసించవలెను!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో వెన్నెలలు వెలిగి విరియాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో లోకములు మురిసి పలుకాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో జలపాత మొలికిపోవాలి!
నవ్వవే పాపాయి నవ్వవే తల్లీ
నవ్వులో శాంత లోకమును చూడమ్మ!!

—పూర్ణ

రంగుల రాటం

రంగురంగులా రాటంమీదా
ఛంగుఛంగునా ఎగిరే గుర్రం
చూసారా? మీరెక్కారా?
గిరగిర బరబర తిరిగే రాటం
చిన్నాపెద్దా ఎక్కే రాటం
చూసారా? మీరెక్కారా?

పాలబుగ్గల పాపల నవ్వులు
గిరగిరతిరిగే రాటంతోపాటు
బరబర గరగర గరాగరా
గిరగిరగిరగిర గిరాగిరా

♦ ♦ ♦

రంగురంగులా రాటంమీదా
ఛంగుఛంగునా ఎగిరే గుర్రం
ఎవ్వరెక్కినా తిరిగే గుర్రం
అందరిదీ మనందరిదీ..

రావే పాపా నిలబడ్డావేం?
భయపడ్తావేం? డబ్బుల్లేవూ?
అయ్యోపాపం? ఆపండర్రా
రంగులరాటం కొందరిదా?
మనందరిదీ

సూరీ నీతీ ఎక్కండర్రా
చిన్నపిల్లలా చిలిపితనంతో
కలకల్లాడే రాజ్యంలోకి
పరుగుపరుగునా పోదాం పదండి
ఎక్కండోయ్ ఎక్కండి
చల్‌చల్ హల్‌హల్

♦ ♦ ♦

ఆ-ఆపండదుగో అరుణపతాకం
వచ్చేసాం ఇక దిగుదాం పదండి
అబ్బా! హోయ్! హోయ్!
ఎవర్దయ్యా ఈ రాజ్యం
మాదే! హా! హా!
నిజంగా మాదే?
బలేబలే బల్ బలేబలే
రంగురంగులా రాటంమీదా
ఛంగుఛంగునా ఎగిరే గుర్రం
ఎక్కాం వచ్చాం - బాలల
రాజ్యం వచ్చాం
రంగురంగులా రాటంమీదా
ఛంగుఛంగునా ఎగిరే గుర్రం
చూశారా మీరెక్కారా?

శ్రీమతి వల్లూరి కమల

"ఏమిటా చూపు"

శ్రీదివి వెంకటసుబ్బారావు, భట్టిప్రోలు

చిన్నారి పాపా!

అల్లీ బిల్లీ
తిరిగేబాల!
కల్లాకపటం
ఎరుగనిపాప!
పలకా బలపం
పట్టుము పాప!
వెడలిక బడికి
పడిగా బాల
ఆటలు మాటలు
నేర్చినపాప!
చదువు సంధ్యలు
చక్కగ నేర్చుము!
చూసినదల్లా
కావాలనక
కానీకొరకై
పేచీపెట్టక
చీటికి మాటికి
అలకలు మాని
ఓరిమిచూపిన
కూరిమి గలుగు
ఓర్వనితనము
నేర్వకుపాప!
అల్లరిపిల్లల
కూడకనీవు
ఎల్లరిమెప్పును
పొందుముపాప!

—దివి లీల

జిత్తులమారి

శేషం సూర్యనారాయణ

పూర్వం ఒక నక్కబావ ఆకలితో అటుఇటిన్తూ అడవిలో పోతూవుంది. అలాపోతూ పోతూ "భగవంతుడా! నేనీ తుచ్ఛాభిధ భరించలేకున్నాను. ఆకలికి ఆగలేక నాశరీరం కంపిస్తున్నది. కాబట్టి నామీద దయచూపి నన్ను కాపాడు తండ్రీ!" అని ప్రార్థిస్తూవుండగానే, కొన్ని రోజులుగా జబ్బుతోవున్న రాబందు రెప రెప కొట్టుకొంటూ క్రిందబడి చచ్చింది. ఇది చూచి నక్కకు, కితకితలు పెట్టినట్లయింది నిజంగా. "నాభక్తికి మెచ్చి భగవంతుడు పంపిన వరప్రసాదం" అని తలచింది నక్క. ఒక్క గెంతులో దాని దగ్గరకెళ్లి, సావకాశంగా కూర్చొని తన జల్లుతోక ఊడిస్తూ రాబందు మాంసం పొట్టన పెట్టుకొంటూంది.

ఇంతలో ఆ అడవంతా ప్రతిధ్వనించేలా ఓ పెద్ద అరుపు వినబడింది. నక్క బావ సకలవయవాలు చల్లబడ్డాయి. ఈ శాస్త్ర మాంసం ఆ పులి భావ, పొట్టన పెట్టుకొంటుందని భయపడింది. వెంటనే నక్కపోతుకొక వుపాయం తట్టింది. ఆ రాబందు కళేబరాన్ని తన పొట్టక్రింద పెట్టుకొనీ మూడుకాళ్లూచాచి తన పొట్టక్రింది రాబందుమాంసాన్ని పీక్కొని తింటూవుంది.

చాలరోజులనుండి తిండిలేక ఆకలికి నకనకలాడుతూ వున్న పులి నక్క దగ్గరకొచ్చి "క్షేమమా" అంది "క్షేమమేబావా" అందినక్క. పులి అందుకొని "బావా చాల ఆకలితో వున్నా. మూడురోజులనుండి పస్తే. ఆ పోకవాగులోని చిట్టికప్పలన్నీ ఖతమయ్యాయి. ఇక గత్యంతరంలేక నీ జాడ వెతుక్కొంటూ వచ్చా అన్నట్లు, ఏదో తింటున్నావ్. నాకొక్కడా పెట్టరోయ్ బావా" అంది. నక్క మొఖంమీద ఆనందం అల్లుకొంది. అయినా దుఃఖించినట్లు నటిస్తూ, "బావా! నీలాటి కనరాజుకే ఆగతి పట్టితే, నాలాటి దరిద్రునిసంగతి కేరఅడగాలా. మూడురోజులనుండి ఆహారంలేక, ఆకలికి ఆగలేక, చేసేదేమీలేక, సాహసించి, బ్రతికుంటే మళ్లా బలపడొచ్చని, కడుపులో కండ పీక్కొనితింటున్నా. అది తింటున్న దగ్గరనుండి ఏదో నీ పుణ్యాన్ని ఆకలి తగ్గుతుంది." అని జోట జోట నీళ్లు కార్చింది కండ్లనుండి.

ఆకలికాగలేని వెర్రి జాగుల వ్యాఘ్రరాజు నక్కమాట నిజమేనని తన కడుపులో కండ పీక్కొని వచ్చి పడింది. విజయ గర్వంతో చెంతచేరిన నక్క పకపకా నవ్వి, "నక్క జిత్తులన్నీ నా దగ్గరుంటే, తప్పించుకొని పోతావా పులి బావా" అంటూ తన బంధువుల రమ్మని కేకవేసింది.

సినిమా

ఆదోనిలో క్రొత్తహాలు

ఆదోనిలో క్రొత్తగా నిర్మించబడ్డ హాలు ద్వారకా టాకీసు ఈరోజు ప్రారంభించబడింది. బి. ఎన్. రెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రొప్రయిటర్లు పి. బసవన్నగౌడ్ సన్స్.

జూలై విడుదలలు

దొంగల్లో దొర, ప్రేమే దైవం, భూలోకరంభ, వినాయక చవితి.

సాధనావారి సంకల్పం

ఈ చిత్ర నిర్మాణం పూర్తిఖర్చయింది. సెన్సారు ఆఫీసు మెంబర్లు మద్రాసులో లేని కారణంగా ఈ నెల 15, 17 వ తేదీలలో సెన్సారు కావచ్చునని తెలుస్తోంది.

థియేటర్ల నిర్మాణంలో రూల్సు సడలింపు

ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో క్రొత్తగా రూపొందబోతున్న సినిమా గ్రాహ్యఆస్థి థియేటర్ల లైసెన్సుల విషయంలో మార్పులు రాబోతున్నాయి. థియేటర్ల నిర్మాణపు పరికరాల్లో నిబంధనలు ముఖ్యంగా తాటాకు, రెల్లు కప్పులు, రేకుల కప్పులు, థియేటర్ల సంఖ్య విషయంలోను, ఆరుబయలు ప్రదర్శనశాలల విషయంలోను మార్పులు చేయబోతున్నారు.

జూలైనుండి ఆంధ్రలో విడుదల కాబోతున్న హిందీ చిత్రాలు

గురుదత్ నిర్మించిన ప్యాసా, లోహార్ నిర్మించిన మిస్ ఇండియా, ఆర్. కె. ఫిలింస్ అబ్ ఫిల్లి దూర్ నహీ, అశోక్‌కుమార్ నటించిన బందీ చిత్రాలు.

కొత్త చిత్రాలు

జూన్ 7 వ తేదీన భరణీవారి "వయసు కావాలి" విడుదలైంది.

బెర్లిన్ చలనచిత్రోత్సవానికి కాబూలీవాలా

రాష్ట్రపతి బంగారు పతకం పొందిన బెంగాలీ ఫిలిమ్ కాబూలీవాలా (రాగూర్ మహాకవి కథ) జూన్ 20 వ బెర్లిన్‌లో ప్రారంభమయ్యే చలనచిత్రోత్సవంలో ప్రదర్శించబడుతుంది.

ఫిలిమ్ డివిజన్ వారి "తంజావూర్, "హంతకులహంతా" (పింక్రీలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ గురించి) కూడా ప్రదర్శింపబడతాయి.

అమెరికాలో కమ్యూనిస్టుబూచి

మాలిలిన్ మాన్రో భర్త, నాటక రచయితా అయిన ఆర్థర్ మిల్లర్‌పై, అమెరికా కాంగ్రెస్‌ను ధిక్కరించారనే కేసులు రెండు పెట్టారు. అమెరికా కాంగ్రెస్ నియమించిన కమిటీ ముందు విచారింపబడటానికి పిలువగా మిల్లర్ వెళ్లలేదు. పదేండ్లక్రితంకమ్యూనిస్టు లనబడేవారితో కలిసి ఇతడు మీటింగులకు హాజరయ్యాడనేదని ఆయనపై ఆరోపణ.

సింహళ భాషలో గౌతమ

గౌతమబుద్ధ చిత్రాన్ని సింహళంలో డబ్ చేయడానికి సింహళ ప్రభుత్వం నిర్ణయించింది. ఇదివరలో కొందరు బౌద్ధమతాధికారులు ఈ చిత్రానికి అధ్యంతరం చెప్పడంవల్ల ఇంతవరకు దానిని బహిరంగంగా ప్రదర్శించలేదు.

సీతారాంపురంలో పార్టీనిధికి విరాళం

గన్నవరం తాలూకా సీతారాంపురంలో బంకురు జయరాంబాబు - ఈగుపల్లి సీతారామమ్మగార్లు తమ వివాహమహోత్సవ సందర్భంలో చెరొకరు 15/-లు కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు.

చిత్రకారుడు —
శ్రీ చల్లా సాంబశివరావు
రైలుగేటువద్ద, భీమవరం